

# అమ్మమ్మ

ఇరువంటి విష్ణురావు, బి. ఏ. బి. ఎల్.

"ఒక్క నిముషము కుదురుగా వుండురా"

"పది నిముషాలు వున్నాను"

"పట్టు పంట్లామురా. ఎక్కడా చిరగలేదు. ఎలాగ నిగనిగ లాడుతూందో"

"నే పుట్టినపుడు కుట్టించిన పంట్లాము. సరి పోతుందా ఏమైనానా"

"ఏదీ, ఓసారి హూ అని వూపిరి ఎగపీల్చు చూద్దాం"

"తీరి కూర్చుని అయినస్పెక్టె ఎక్కడ దాపు రించాడు నాప్రాణానికి"

"ఇనస్పెక్టె కాదురా. ఇనస్పెక్టరు"

హూ హూ హూ

"ఆ. అలాగ. చూశావా. కొంచెము బిగ పెట్టు, గుండీలు పెట్టుతాను."

"ఇక బెల్టు అక్కరలేదు అమ్మమ్మా."

"ఇప్పు డెలావుందో చూడు."

"ఏడిసినట్టుంది. బస్తాలో కూరావు."

"నీ మొఖం. ఎంత రీవిగా వున్నావో."

"సరే, కాని ఓచిక్కు వచ్చింది,"

"ఏమిటి?"

"మాబడిలో డ్రిల్లు చెపుతారు ఇలాగ. 'ఒన్', 'టూ', 'త్రీ'" (పర్)

కృష్ణుడు మోకాళ్లను వంచకుండా వంగి చేతు లతో బొటనవ్రేళ్లు పట్టుకొన్నాడు. పిఱ్ఱమీద పొడుగున చిరిగింది పట్టు పంట్లాము.

"పంట్లాము పోయిందని ఏడుస్తూంటే బుగ్గ పట్టుకొంటా వేమిటి?"

"నీఖర్మం ఎవరేమి చేస్తారు! ఇక గుడ్డలులేవు."

అమ్మమ్మ స్నానానికి వెళ్లింది. తడిగుడ్డతో తిరిగి వచ్చేటప్పటికి అతి కంగారుగా మొలక్కి చుట్ట బెట్టుకొం




— ట్టరు చంపుతాను. రాగానే యిచ్చేస్తాను లే. కుట్టుకుందువు గాని....."

* * *

వగర్చుకొంటూ క్లాసులోకి వెళ్లేటప్పటికి నల్లకోటు తొడుగుకున్న ఓ మున

టున్నాడు ఒక తెల్ల గుడ్డని. మేకుకు తగి లాయన చుఱచుఱ చూస్తూ గబగబ "నెట్స్,
లించిన మడిపంచె విప్పుకొంటూ అమ్మమ్మ నెట్స్, Dunces నెట్స్" అంటూ కృష్ణుడివైపు

"ఎక్కడో సంపాదించావే గుడ్డ, యికనేం ...ఓరి వెధవా దీన్ని చింపావ్రా."

"ఈ రోజు బడికి వెళ్లకపోతే




తిరిగాడు.

"సార్!"

"అన్నిటికన్న వుపయోగమైన జంతువేది?"

"అమ్మమ్మ" అన్నాడు కృష్ణుడు. గొల్లుమన్నారు అంతా.